# ప్రాంతీయ సహవాస తర్భీదు కూటములు - జూన్ 2009

అనేక మహాసభలు ఆయా స్థలములలో జరుగుచుండుటను మనము గమనిస్తాము. కానీ ఆ కూటములలో రక్షింపబడినవారు చాలా తక్కువ మంది మాత్రమే స్థానిక సంఘములలో చేర్చబడుటను కూడ మనం గమనించగలము. సువార్తికులు విన్నవించు సత్యమేమిటంటే కేవలము 3 శాతము నుండి 16 శాతము వరకే రక్షింపబడినవారి మొత్తములో నుండి స్థానిక సంఘములలో చేర్చబడుచున్నారని తెలియజేస్తున్నారు.

అంతర్జాతీయకముగా, లెక్కకు మించిన ఆత్మలు సంఘములలో చేర్చబడుచుండుట కేవలము ప్రాంతీయ సహవాసములు కల్గిన సంఘములే అని సాధారణంగా చెప్పవచ్చును.

జోయల్ కొమిస్కి (Joel Comiskey) అను దైవజనుడు పైనుదహరింపబడిన సత్యములను పరిశోధించుటకు 8 దేశాలలోని గొప్ప గొప్ప సంఘములను స్వయముగా దర్శించి, సమయమును, ధనమును వెచ్చించి కొన్ని సత్యములను కనుకొన్నాడు.

ఈక్వేడార్ అను దేశములో కేవలము 3.5 శాతము మాత్రమే క్రైస్తవులుగా పరిగణింపబడిన వారి మధ్యలో ఒక గొప్ప సంఘము ఉద్భవించుటలోని కారణము ప్రాంతీయ సహవాసములే అని ఉద్ఘాటించాడు.

అమెరికాలోని, బేతని వరల్డ్ ప్రేయర్ సెంటర్ (Bethany World Payer Centre) నందు సంవత్సరానికి జరుగు ప్రాంతీయ సహవాసనాయకుల తర్భీతు కూటమునకు 1000 కాపరులు హాజరయ్యారగుతారని తెలిసికొనవలెను. అందును బట్టి ప్రాంతీయ సహవాసముల ప్రాముఖ్యతను మనము గుర్తించగలము. దీనికి గల కారణము ఈ సంఘస్తులు కొలంబియా, ఎల్ సెల్ వడార్ (Elselvador), కొరియా, సింగపూర్ దేశములలోని సంఘములను దర్శించి వారి ప్రాంతీయ సహవాసములను బలపరచుట ద్వారానే. హోన్డురాస్ (Honduras) దేశములోని తెగుసిగల్పా (Tegucigalpa) అనే పట్టణములోని లవ్ ఎలైవ్ చర్చ్ (Love Alive Church) లోని 7,500 స్థానిక సభ్యులలో 90 శాతము వారమునకు జరుగు ఒక ప్రాంతీయ సహవాసములో పాల్గొనెదరు.

ప్రాంతీయ సహవాసములను ఇంగ్లీషు భాషలో ప్రేయర్ సెల్స్ (Prayer Cells) అని సంభోదించెదరు. దానికి అర్ధము ప్రార్ధనాకణములు. ఒక్క చుక్క లేక ఒక బొట్టు రక్తములో 30 కోట్ల కణములు ఉన్నవని శాస్త్రజ్ఞులు సెలవిస్తున్నారు. ఇటువంటి కోట్లకొలది కణములు ఒక మానవ దేహమును ఒక రూపముకు ఎలా తీసికొనివస్తున్నదో అలాగే ఒక సంఘములోని అనేక ప్రాంతీయ సహవాసములు (ప్రార్ధనాకణములు) (Prayer Cells) ఒక సంఘమునకు రూపు తీసుకొనిరాగలదు.

18వ శతాబ్దములో జీవించిన దేవ సేవకుడు జాన్ వెస్లీ చిన్న చిన్న ప్రాంతీయ సహవాసములు వేలకొలది ఏర్పరచుట ద్వారా పదివేలకొలది విశ్వాసులు తర్భీతు పొందినట్లు చరిత్ర వివరించుచున్నది. **జాన్ వెస్లీ గారు ఒక విశ్వాసి క్రీస్తును అంగీకరించుటలో సంతోషించలేదు కాని, ఆ వ్యక్తి ఒక ప్రాంతీయ సహవాసములో పాల్గొని శిష్యులుగా తీర్చబడుటలోనే తృప్తి చెందేవారు.** శిష్యులుగా తీర్చి దిద్దబడుట మొదట ప్రాంతీయ సహవాసములోనే. జాన్వెస్లీగారు 12 మంది మించక చిన్న చిన్న ప్రాంతీయ సహవాసములు ఏర్పరచుట ద్వారా, అదే ప్రాంతీయ సహవాసములు మరి మరి అభివృద్ధి చెందుట ద్వారా గొప్ప సేవను నొనరించారు. 21వ శతాబ్దములో, దైవ సేవకుడైన పాల్ యాంగిచో గారు లేక డేవిడ్ యాంగిచో గారి సంఘములో రెండున్నర లక్షల మంది సభ్యులుగా

గల సంఘములో 25,000 ప్రాంతీయ సహవాసములు గల్గియున్నారు.

ప్రాంతీయ సహవాసనాయకులు వారి సహవాసములను రెండుగా, నాలుగుగా విభజించకుండా ఉండినట్లయిన **ఆ నాయకులను చూచి మీరు కొన్ని దినములు ఉద్యోగమునకు శెలవు పెట్టి ఉపవాసముతో ప్రార్ధించి మిమ్ములను మీరు సరి చేసికొనండి అని వారిని చూచి పాల్ యాంగిచో చెప్పెడివారు.**

సీసర్ కేస్టల్లానో (Cesar Castellano) అను దైవజనుడు కొలంబియా అనే దేశములోని బగోటా (Bagota) అను పట్టణము నుండి ప్రయాణమై కొరియా దేశమునకు వెళ్లి, ప్రాంతీయ సహవాసములలోని కొన్ని గొప్ప సంగతులను నేర్చుకొని ప్రస్తుతము 10,000 ప్రాంతీయ సహవాసములను తన సంఘములో స్థాపించాడు. ఆయన సంఘము ఎదుట పెద్ద పెద్ద బానర్స్ (Banners) లలో ఈ సంవత్సరానికి ఇన్ని నూతన ప్రాంతీయ సహవాసాలు ఏర్పరచబడాలని సంఘ గురిని ప్రదర్శిస్తారు.

అదే విధంగా ఈక్వెడార్ అను దేశములోని సెర్జియో సోలార్జానో (Sergio Solarjano) అను దైవసేవకుడు కొరియా దేశమునకు వెళ్లి తన సంఘములోని 1,16,000 లక్షా పదహారువేల మంది సభ్యులు 5,300 ప్రాంతీయ సహవాసములలో పాల్గొనునట్లు కృషి చేసారు. ఈ సంఘస్తులు 600 బస్సులను ఆ యా ప్రాంతీయ సహవాసముల స్థలముల నుండి ఏర్పరచి, ప్రతి ఆదివారము సంఘ ఆరాధనకు నడపించేవారు.

సింగపూర్‌లోని ఫెయిత్ కమ్యూనిటీ బాప్టిస్ట్ చర్చ్ (Faith Community Baptist Church) 600 సభ్యులతో ప్రారంభమై ప్రస్తుతము 7000 సభ్యులతో 500 ప్రార్ధనా సహవాసములు కలిగియున్నారు. సంవత్సరానికి జరుగు ప్రాంతీయ సహవాసపు తర్ఫీతు కూటములకు 1500 మంది హాజరువుతారు.

ఒక ప్రాంతీయ సహవాసము మరొక ప్రాంతీయ సహవాసమును ఏర్పరచుటకు ఆ నాయకుని విద్యపైగాని, తన స్తోమతపై గాని ఆధారపడియుండదు. అతడు పురుషుడుగానో లేక స్త్రీ గానో ఉన్నను ఎటువంటి వ్యత్యాసము లేదు ఆ నాయకుడికి లేక నాయకురాలికి కొన్ని ఆత్మీయ వరములు ఉన్నను, లేకపోయినను ఫర్వాలేదు కాని, ఆ ప్రాంతీయ సహవాస నాయకుడు లేక నాయకురాలు ప్రార్ధనలో గడుపుచు, ఆ ప్రాంతీయ సహవాస సభ్యుల కొరకు ప్రార్ధించుచు యుండవలెను. ప్రార్ధనా సహవాసములో ప్రసంగములు సిద్ధపరచుట కన్నా తన హృదయము ప్రాంతీయ సహవాస సభ్యుల కొరకు భారము కలిగియుండవలెను. మరియు తాను నడిపించుచున్న ప్రాంతీయ సహవాసము సంవత్సరములోపున మరొక నూతన సహవాసమును ఏర్పరచవలెనన్న దృక్పధము కలిగియుండవలెను.

అంతర్జాతీయముగా ప్రాంతీయ సహవాస నాయకులలో సగము మంది స్త్రీలు సగము పురుషులు.

ఆఫ్రికా ఖండమునకు ఇంగ్లాండు నుండి ఇద్దరు వ్యక్తులు ప్రయాణము చేసారు. వారి వృత్తి కేవలము పాదరక్షకులు అమ్మడం. వారిలో ఒకరు ఆఫ్రికా ఖండములో కేవలము చెప్పులు తప్ప ఎవరుకూడా పాదరక్షకులు (Shoes) వాడటం చూడలేదు గనుక, తన కంపెనీకి ఈలాగు ఒక తంతి (Telegram) పంపాడు. "అయ్యా ఈ స్థలములో  షూష్ (Shoes) మనము అమ్మలేము కారణం ఎవరూ కూడా ఇక్కడ షూష్  (Shoes) వాడటం లేదు." వారిలో మరొకరు ఇచ్చిన టెలిగ్రాంలో "అయ్యా, ఈ దేశంలో షూష్ (Shoes) అసలు లేవు గనుక షూష్ అమ్మడానికి, ప్రవేశపెట్టడానికి మంచి స్థలం" అని తంతి పంపాడు.

పాల్ యాంగిచో గారిని అయ్యా కొరియా దేశములోవలె అమెరికాలో ఎందుకు అన్ని ప్రాంతీయ సహవాసములు లేవు అని ప్రశ్నించగా ఆయన ఇచ్చిన జవాబు "సంఘ అధికారులు సామాన్య ప్రజలను పరిచర్యకు వాడుకోకుండా ఉండు కారణమును బట్టి" అని ప్రస్తావించారు.

మంచి శిక్షణ (Training) పొందాలంటే దాన్ని పట్టుకోవాలి. నేర్చుకొనేది తర్వాత. Best training is caught & not taught.

సెలిసీ అను ఒక ప్రాంతీయ సహవాసపు నాయకురాలు ప్రాంతీయ సహవాసము జరుగు దినము ఒక రోజు ముందు టెలీఫోన్ చేస్తూ సభ్యులకు కూటమునకు రమ్మని జ్ఞాపకము చేసేవారు.

సీసర్ కేస్టలోనోస్ (Ceasar Castellanos) ప్రస్తావించేది ఏమనగా ప్రతి విశ్వాసి ఒక ప్రాంతీయ సహవాసమును నడిపించగలడు. రక్షింపబడి, బాప్తీస్మ కార్యక్రములో పాల్గొనిన ప్రతి విశ్వాసి జన సమూహములకు సహవాసములకు సహపరిచర్య చేయగలడు. మహాసభలలో మరియు టి.వి. పరిచర్యలో లక్షలాది ప్రజలకు సువార్త నందించగలడు. బేతని సంఘము 90 మంది మిషనెరీలను, 24 దేశాలలో పోషిస్తున్నారు. ఈ సంఘం వేల కొలది ప్రాంతీయ సహవాసములు కలిగిన ఒక గొప్ప సంఘము.

ఈ సంఘములో ఎవరికి కూడా బాప్తీస్మము అడిగిన వెంటనే ఇవ్వరు కాని ఆ వ్యక్తి ప్రాంతీయ సహవాసములో పాల్గొనుచు ఆ ప్రాంతీయ నాయకుని ద్వారానే కాపరులకు తెలియజేసి తదుపరి బాప్తీస్మము పొందగలడు.

నాయకుడు మొట్టమొదట తన్నుతాను సిద్ధపరచుకొని తరువాత తన ప్రసంగమును సిద్ధపరచవలెను. అతడు తన ప్రాంతీయ సహవాసము ఎప్పుడు నూతన ప్రాంతీయ సహవాసమును స్థాపింపవలెనో మొదట తీర్మానించవలెను.

**ఈ సమయమందు**

1. ఎవరు మీలో మీ పరిసరాలలో నివసించుచున్న ఇద్దరు ముగ్గురు లేక నలుగురును చేర్చి వారములో మీకు వీలైన దినమందు, ఆ దినములో వీలైన సమయమందు కలిసి ప్రార్థించగలరో తీర్మానించండి.
2. ఎవరు మీలో తమ గృహమును కాని, గదిని కాని నలుగురు కలసి ప్రార్థించుకొనుట వారములో ఏదైన దినము రెండుగంటలు కేటాయించగలరో దేవుని సముఖములో తీర్మానించండి.

పై తీర్మానములు మీరు చేసినట్లయితే మాకు ఫోన్ చేయండి. ప్రభువు మిమ్మును దీవించును గాక.

ఇట్లు ప్రేమతో

**రెవ॥ డా॥ జాన్‌సోమయ్య**

సంఘ సీనియర్ కాపరి

తెలుగు క్రైస్తవ సంఘం - కువైట్

మొబైల్ నెం. : 99700949

# ప్రాంతీయ సహవాస తర్ఫీదు కూటములు - జూన్ 2009

**ఈ క్రింది వాటిలో సరియైన దానికి టిక్ పెట్టండి.**

**1.** మీరు పరిచర్య చేయుచున్న మొంతకా (జిల్లా)? ఈ క్రిందది కానట్లయితే మీ మొంతకా పేరు ......................

1. హవల్లీ ☐ 2. సాల్మియా ☐ 3. మాలియ ☐
4. జాబ్రియా ☐ 5. రోదా ☐ 6. సులేభికత్ ☐

**2.** మీకు వివాహమైనదా ☐ వివాహము కాలేదా ☐

**3.** మీ యొక్క విద్యార్హతలు

1. 1-8 తరగతుల విద్య ☐ 2. 8-10 తరగతుల విద్య ☐ 3. 11-12 తరగతుల విద్య ☐
4. డిగ్రీ పొందిన విద్య ☐ 5. డిగ్రీకి మించిన విద్య ☐

**4.** మీ యొక్క ప్రాంతీయ సహవాసములో ఎంతమంది సహాయ నాయకులు (Assistants) మీకు ఉన్నారు?

1. ఒకరు ☐ 2. ఇద్దరు లేక ముగ్గురు ☐

**5.** యేసుక్రీస్తు ప్రభువును ఎప్పుడు మీరు స్వరక్షకునిగా అంగీకరించిరి?

1. ఆరుమాసముల ముందు ☐ 2. సంవత్సరము ముందు ☐
3. రెండు సంవత్సరముల ముందు ☐ 4. మూడు సంవత్సరముల ముందు ☐

**6.** ఎంత వరకు నీవు ప్రాతీయ సహవాస నాయకుడిగా/నాయకురాలిగా బైబిల్ తర్ఫీతు (Training) పొందావు?

1. మీ ప్రాంతీయ సహవాసములోని వారి కన్నా తక్కువగా ☐
2. మీ ప్రాంతీయ సహవాసములోని వారివలె ☐
3. మీ ప్రాంతీయ సహవాసములోని వారి కన్నా ఎక్కువగా ☐

**7.** ఇంచుమించు ఒక దినమునకు ప్రాంతీయ సహవాస నాయకునిగా/నాయకురాలిగా, వ్యక్తిగతముగా బైబిల్ గ్రంథము చదవడానికి మరియు ప్రార్థించడానికి కలసి మొత్తము గడిపేది.

1. 15 నిముషాలు ☐ 2. 30 నిముషాలు ☐ 3. ఒక గంట ☐

**8.** మీ ప్రాంతీయ సహవాస సభ్యుల నిమిత్తము ఎన్నిసార్లు ఒక వారములో ప్రార్థించుచున్నావు?

1. దినానికి ఒకసారి ☐ 2. రెండు దినములకు ఒకసారి ☐
3. వారమునకు ఒకసారి ☐

**9.** ప్రాంతీయ సహవాస నాయకునిగా ప్రాంతీయ సహవాసములో ప్రసగించడానికి ఎంతసేపు నీవు సిద్ధపడతావు?

1. ఒక గంట ☐ 2. రెండు గంటలు ☐ 3. మూడు గంటలు ☐

**10.** ప్రాంతీయ సహవాస నాయకుడిగా నీ ప్రాంతీయ సహవాసపు సభ్యులను ఒక్క మాసములో ఎన్నిసార్లు వారితో (Contact) మాట్లాడుచున్నావు వ్యక్తిగతముగా గాని, ఫోన్‌లో గాని?

1. ఒకసారి ☐ 2. రెండుసార్లు ☐ 3. మూడుసార్లు ☐

**11.** మూడు మాసములకు ఒకసారి వస్తున్న 5వ వారములో సాంఘీక వారముగా కూడుచున్నారా?

........................................................

**12.** ప్రాంతీయ సహవాస నాయకుడిగా/నాయకురాలిగా ఎన్నిసార్లు నూతన వ్యక్తులను ఒక మాసములో ఆహ్వానిస్తున్నావు?

1. ఒకసారి ☐ 2. రెండుసార్లు ☐ 3. మూడుసార్లు ☐

PTO

**13.** **మాసములో ఎన్నిసార్లు మీ ప్రాంతీయ సహవాసపు సభ్యులను చూచి, మీ మీ స్నేహితులను మన ప్రాంతీయ సహవాసమునకు ఆహ్వానించండి అని చెప్పుచున్నారు?**

1. ఒకసారి ☐ 2. రెండుసార్లు ☐ 3. మూడుసార్లు ☐

**14.** **గతమాసములో మీ ప్రాంతీయ సహవాసమునకు ఎంతమంది నూతనమైన వారు వచ్చారు?**

1. ఒకరు ☐ 2. ఇద్దరు ☐ 3. ముగ్గురు ☐

**15.** **భవిష్యత్తులో ఎంతకాలము తరువాత మీ ప్రాంతీయ సహవాసము మరొక ప్రాంతీయ సహవాసమును స్థాపించగలదు?**

1. మూడు మాసములు ☐ 2. ఆరు మాసములు ☐ 3. ఒక సంవత్సరము ☐

**16.** **నీ యొక్క స్వంత ఉద్దేశ్యము చొప్పున ప్రాంతీయ సహవాస పరిచర్యకు కావలసిన ముఖ్య అర్హత ఏమిటి?**

1. వ్యక్తిత్వము ☐ 2. బైబిల్ విద్య ☐
3. ఆత్మీయ వరములు ☐ 4. కాపరి గుణగణాలు ☐

**17.** **నీకు కలిగిన ముఖ్యమైన ఆత్మీయ వరమేమిటి?**

1. సువార్త సేవ ☐
2. నాయకుడిగా/నాయకురాలిగా ఉండుట ☐
3. కాపరి గుణగణములు కల్గియుండుట ☐
4. కనికరయుక్త కార్యముల పట్ల శ్రద్ధ కలిగియుండుట ☐
5. బోధించు వరము కలిగి యుండుట ☐

**18.** **మీ ప్రాంతీయ సహవాసము ఎంతకాలముగా జరుగుచున్నది ?**

.......................................................

**19.** **మీ ప్రాంతీయ సహవాసము వలన మరొక ప్రాంతీయ సహవాసము స్థాపించబడినదా లేదా?**

.......................................................

**20.** **ఒక వేళ మీ ప్రాంతీయ సహవాసము వలన మరొక ప్రాంతీయ సహవాసము స్థాంపించబడితే ఎంతకాలమునకు అది ఏర్పడినది?**

.......................................................

**21.** **నీవు ప్రాంతీయ సహవాస నాయకుడిగా ఏర్పడిన తరువాత మీ ప్రాంతీయ సహవాసము నుండి ఎన్నిసార్లు మరో ప్రాంతీయ సహవాసములు ఏర్పరచబడినవి?**

1. ఒకసారి ☐ 2. రెండుసార్లు ☐ 3. మూడుసార్లు ☐

**22.** **ప్రాంతీయ సహవాసములను అభివృద్ధి పరచుటకు నీ స్వంత తలంపులను తెలియజేయుము.**

..............................................................................................................................

..............................................................................................................................

(మీ జవాబులు ప్రాంతీయ సహవాసముల అధ్యక్షునికి (రెవ॥ గాబ్రియేలు) ఒక వారములోపుగా అందించవలెను)

**రెవ॥ డా॥ జాన్‌సోమయ్య**

సంఘ సీనియర్ కాపరి, తెలుగు క్రైస్తవ సంఘం - కువైట్

మొబైల్ నెం. : 99700949